సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

| సంపుటి : 02 | సంచిక : 15 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 19.04.2025 |
|---|---|---|---|---|



## సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక
- రూ. లక్ష చొప్పున తొలి దశ బిల్లుల మంజూరు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

2 లో







## ఐకేపీ సెంటర్‌లో పిడుగుపాటు

- 12 మందికి గాయాలు
- పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలంలో శుక్రవారం సాయంత్రం అకాల వర్షం రావడంతో రైతులు దుఖ సాగరంలో మునిగారు. మండలంలోని పలు గ్రామాలలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. మండలంలోని ఆలీంపురం గ్రామంలో ఐకేసీ సెంటర్ వద్ద పిడుగు పడి 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో వంగపల్లి రంగారెడ్డి, వంగపల్లి సుశాంత్ రెడ్డి, గంట పద్మ, భీమ్ రెడ్డి జనార్దన్ రెడ్డి, భీమ్ రెడ్డి భారతమ్మ, దండ్యాల మల్ రెడ్డి, గూడెం మంగమ్మ, పాకాల మల్లయ్య, పారుపల్లి నందిని ఉన్నారు. కాగా, క్షతగాత్రులను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ ఆస్పత్రిలో పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.







wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

General News



## సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

- పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక
- రూ. లక్ష చొప్పున తొలి దశ బిల్లుల మంజూరు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు. బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, పైకప్పు స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ.2 లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ.5 లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో మొదటి విడతలో భాగంగా మొత్తం 716 మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. ఇందులో 354 మంది ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ చేయగా, 97 మంది లబ్ధిదారులకు బేస్మెంట్ స్థాయి వరకు ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తొలి విడతగా.. బేస్మెంట్ దశ నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి లక్ష రూపాయల చొప్పున ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని, జనగామ జిల్లాకి సంబంధించి బెస్మెంట్ పూర్తయిన నిర్మాణాలకు ఇప్పటి వరకు మొత్తం 43 మంది లబ్ధిదారులకు రూ.లక్ష చొప్పున నిన్న గురువారం వారి అకౌంట్లలోకి ప్రభుత్వం నగదు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. మిగతా లబ్ధిదారులకు కూడా రేపటి లోగా జమ అవుతాయన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ నెల 22 నుంచి 30వ తేదీ లోపు మండల స్థాయి అధికారులు పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి, మే 2వ తేదీన గ్రామ పంచాయతీ/వార్డు కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాను ప్రదర్శిస్తామని మే 5వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ఇస్తామని కలెక్టర్ తెలిపారు.




## క్రీడలతో మానసికోల్లాసం

### డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి

**జనగామ, మన చౌరాస్తా :** క్రీడలతో మానసికోల్లాసం చేకూరుతుందని డీసీసీ ప్రెసిడెంట్ , మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రాజీవ్ మెమోరియల్ ట్రోఫీ బహుమతి ప్రదానోత్సవం జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ గ్రౌండ్‌లో జరిగింది. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొమ్మూరి విచ్చేసి మొదటి విజేత మహబూబాబాద్ టీంకు రూ. 50 వేల నగదు బహుమతో పాటు షీల్డ్, రెండో బహుమతి జనగామ టీంకు 25 వేల నగదు బహుమతో పాటు షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్, క్రీడాకారులు , సీఐ దామోదర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజ్, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి, వివిధ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారు ప్రవీణ్ కుమార్, విజయ్, మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, నాయకులు చందు, రాజిరెడ్డి, పత్తి నరేందర్, రఘు, ముజ్జు, అనిల్, రాజు, శ్రీను, రమేశ్ పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడిగా జాయ మల్లేశ్



**జనగామ, మన చౌరాస్తా :** బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడిగా జాయ మల్లేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ చేతుల మీదుగా మల్లేశ్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల సంక్షేమ కోసం పనిచేస్తానని, జనగామలో సంఘ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, బీసీ నాయకులు సలెంద్రీ శ్రీనివాస్, మొర్తాల ప్రభాకర్, దేవర సత్యం, మంగ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ సభను విజయంతం చేయాలి

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** వరంగల్‌లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడాతూ.. బీఆర్ఎస్ రజతోత్సవ సభ కనివిని ఎరుగని రీతిలో జరగనుందని ఆయన తెలిపారు. ఈ సభకు 10 లక్షల మంది రానున్నారని తెలిపారు. దేశంలో తెలంగాణకు గుర్తింపు తెచ్చింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ముషిపట్ల విజయ్, సీనియర్ జిల్లా నాయకులు గూడ కిరణ్ కుమార్, ద్యావరా యాకయ్య, లోకుంట్ల సుజన్ కుమార్, బండి కుమార్, దుబ్బాక హరీష్ గౌడ్, మార్కలా మహేందర్ రెడ్డి, కుర్ర రాజేందర్ నాయక్, ముప్పిడి సాంబా, బాల్నే పరుశరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు పాడి గేదేలు మృతి

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలంలో పోతిరెడ్డిపల్లెలో ఈదురు గాలులతో కూడిన వర్షానికి పిడుగు పడి మూడు పాడి గేదెలు మృతి చెందాయి. గుడిసె కనకయ్య పాడి గేదె, దూడ, గడ్డం నరేష్ పాడి గేదే సుమారు వీటి విలువ 3 లక్షల వరకు ఉంటుందన్నారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని రైతులు వేడుకుంటున్నారు.



Local News



# కేసీఆర్ మళ్లీ రావాలంటున్నరు

- దేశ చరిత్రలోనే ఈ సభ హిస్టరీగా మిగిలిపోతుంది
- కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల్లో ఆగం చేసింది
- వరంగల్ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా

**ఎల్కతుర్తి, మన చౌరాస్తా :** ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ ఎస్ రజతోత్సవ మహాసభ స్థలా ఏర్పాట్లను శుక్రవారం జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి పరిశీలిం చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'తెలంగాణ ఉద్యమం నాటి నుంచి నేటి వరకు కేసిఆర్ గారి నాయకత్వంలో మొట్ట మొదటగా కరీంనగర్ లో సింహా గర్జన సభ నిర్వహించడం జరిగింది. ఆ తరువాత ఈనాటి వరకు ఏ రోజు ఎక్కడ సభ పెట్టిన చాలా క్రమశిక్షణగా జనాలను తీసుకోని వచ్చి వారిని ఉత్తేజ పరిచేలా బీఆర్ఎస్ పార్టీ ముందుకు దూసుకవెళ్తోంది. హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి క్రాస్ రోడ్డున ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల చరిత్రను ప్రజలకు తెలియచేసేందుకు బ్రాహ్మణమైన సభను జరుపబో తున్నాం. సభకు వచ్చే ప్రజలందరికి లక్షలాది మజ్జిగ, మంచినీళ్ల ప్యాకెట్లు ఏర్పాటు చేస్తున్నాం.. నలుమూలాల అద్భుతమైన పార్కింగ్ ఏర్పాటు కూడా చేస్తున్నాం.. పార్కింగ్ విషయంలో ప్రతి నియోజకవర్గం నుంచి ముఖ్య నాయకులు ముందుగా వచ్చి చూసుకొని వెళితే సులు వుగా ఉంటుంది. భారతదేశ చరిత్రలో అద్భుతమైన సభగా నాడు తెలంగాణ రాష్ట్ర సమితి నేడు భారత రాష్ట్ర సమితి కాబోతుంది. తెలంగాణ ఉద్యమంలో ప్రజలందరినీ మమైకం చేసి ఊర్రుతలు ఊగించే బ్రాహ్మణమైన కరీంనగర్ సింహ గర్జన, వరంగల్ అద్భుతమైన సభ కావొచ్చు.. గ్రామాల్లోకి వెళితే తెలంగాణ వాదులు, ప్రజలు తాము కూడా వస్తామని వాహనాలు ఏర్పాటు చేయాలనీ కోరుతున్నారు. కేసిఆర్ పదేళ్ల కాలంలో రైతాంగాన్ని బ్రాహ్మణంగా చేసిండు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 16నెలలోనే పడకేసింది. రైతుబంధు రావటం లేదు.. కేసీఆర్ రెండు సార్లు రుణమాఫీ ఇచ్చారు. కానీ ఈ ప్రభుత్వం అసలు హామీని పక్కన పెట్టేసింది. దొడ్డు ఒడ్లకు బోనస్ ఇస్తానని బోగస్ చేశారు. రైతు భీమాలేదు. నష్టం పోయిన పంటకు 10 వేలు ఇవ్వమని కోరితే ఇప్పటి వరకు ఇవ్వలేదు. కేంద్రాలు ప్రారంభం చేసే తెలివి లేదు. పండిన పంటను కొనే తెలివి లేదు. కట్టిన రిజర్వాయర్లు, కాలువలు, పంపులు, మోటార్లు నడిపే తెలివి లేదు. అవగాహన రహిత్యంతో తెలివి తక్కువ తనంతో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మొత్తం వ్యవసాయం కుంటు పడే విధంగా చేసింది. 2014లో 24 లక్షల మెట్రిక్ టన్నులు తీసుకుంటే 2023లో 141లక్షలు మెట్రిక్ టన్నులు పండించి ఎఫ్ సీఐ అందిదాం.. మరొక కోటి 60లక్షలు తినడానికి ఇచ్చినాం.. నువ్వు ఇచ్చింది కాదు నువ్వు చేసింది ఏమిలేదు.. నీకు ప్రభుత్వం మారినప్పుడే 3 కోట్ల మెట్రిక్ టన్నులు ఈ తెలంగాణ రైతాంగం పండించింది. నీకు తెలివి ఉంటే 2004నుంచి 2014వరకు ఈ ప్రభుత్వంలో ఉంది కాదా.. ఎందుకు ఇంత పంట పండించలేదు.. ఎందుకు నీళ్లు ఇవ్వలేదు.. 24 గంటల కరెంటు ఇచ్చినం..46 వేల చెరువులు బాగుచేసుకున్నాం.. పండించే ప్రతి పంటను కొన్నాం. కాబట్టి ఇవాళ 70 వేల కోట్లు సపోర్ట్ ఇచ్చినం.. లక్ష 50 వేల మందికి రైతు భీమా ఇచ్చినం.. నేడు వ్యవసాయం పండుగ చేస్తే నువ్వు ఇవాళ వ్యవసాయం దండుగ చేస్తూ పంట ముప్పై శాతం తక్కువ పండించింది. పండిన పంటలో అకాల వర్షం వల్ల కొంత పోయింది. రైతాంగం ను ఇవాళ మోసం చేస్తున్నావ్..' అంటూ రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. బీఆర్ ఎస్ పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం ఇస్తా అన్నారు.. మహిళలకు 2500 ఇస్తా అన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నారు.. నిరుద్యోగ భృతి అన్నారు.. ఇవ్వన్నీ ఇస్తానని అమలు కానీ వాగ్దానాలు చేసి అధి కారంలోకి వచ్చి గద్దె నెక్కి బడ్జెట్ లేదు పొంతనలేని సమాధానం చెబుతున్నారని విమర్శించారు. ఒక వైపు హైడ్రా పేరుతో.. ఒకవైపు మూసి ప్రక్షాళన.. ఒక వైపు భూములను కోళ్లగొట్టే విధంగా ధరణిని భూభారతిగా చేసి ఎదో చేస్తా అని చెప్తున్నారని అన్నారు. కేసీఆర్ రావాలి.. తెలంగాణ రాష్ట్రం నష్ట పోకుండా ఉండాలని యావత్తు ప్రజానీకం కోరుకుంటున్నదన్నారు. 25 ఏళ్ల పార్టీ పెట్టి విజయతీరాలను ముందు ఉంచేందుకు ప్రజల కోరికల మేరకు అద్భుతమైన సభను ఏర్పాటు చేశారు. గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున తరలివచ్చేందుకు రెడీ అవుతున్నారు. భారత దేశ చరిత్రలోనే ఆ సహ హిస్టరీగా మిగిలిపోతుందన్నారు.








# వీడీసీలనులను నిషేధించాలి

**జనగామ, మన చౌరాస్తా :** రాజ్యాంగ వ్యతిరేక శక్తులుగా చలామణి అవుతున్న వీడీసీలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ జనగామ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కల్లుగీత కార్మిక సంఘం సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఎర్గట్ట మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గత ఆరు నెలలుగా కల్లుగీత కార్మికులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన వీడీసీలపై చట్టపరమైన చర్యలు తీసుకోలన్నారు. గౌడ మహిళలను శ్రీరామ నవమి సందర్భంగా గుడి నుండి గెంటివేసి, గీత కార్మికులకు ఉపాధి కల్పించే ఈత చెట్లను కాల్చివేసిన దుర్మార్గులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, గోప సీనియర్ రాష్ట్ర నాయకులు కన్నా పరుశరాములు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తూటి దేవదానం, గడ్డం యాదగిరి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎండి షబానా, గిరిజన సంఘం జిల్లా నాయకులు రమావత్ మిత్యానాయక్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు కొలిపాక నరసింహులు, బిజెపి గీత సెల్ జిల్లా నాయకులు బొమ్మ కంటి అనిల్ కుమార్, గోపా జిల్లా కోశాధికారి దూడల రాజా సంపత్, గోపా నాయకులు గోపగోని సుగుణాకర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మార్క ఉపేందర్, జొన్న గాని శ్రీనివాస్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సురుగు రాజేష్, తాళ్లపల్లి అంజయ్య, వంగ వెంకటేష్, సీసా శ్రీధర్, చీకట్ల నవీన్, బసవగాని మహేందర్, కొర్రెముల పరుశరాములు, బాల్నే ఉమాపతి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిది ప్రశాంత్, బూడిది సంపత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కఠినంగా శిక్షించాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** నిజామాబాద్ జిల్లా ఎర్గట్ట మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గత ఆరు నెలలుగా కల్లుగీత కార్మికులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన వీడీసీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేర్యాల పాత బస్టాండ్ వద్ద తాళ్ళరాం పూర్ వీడీసీల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట్ మావో తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో ఎండి జాస్ రేకులతో ఏర్పాటు చేసుకున్న గుడిసె పై రేకులు శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షాలు ఈదురు గాలులకు రేకులు కొట్టుకపోయి ఇంట్లో ఉన్న సామాన్లు మొత్తం వర్షానికి తడిసి ముద్దయిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం వెంటనే ఎండి ఎజాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని, తను దాదాపు పది సంవత్సరాలకు పైబడి ఈ పూరి గుడిసెలో జీవిస్తున్నాడని, గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తదని ఎదురు చూస్తూ పది సంవత్సరాలు గడిచిపోయింది. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తుందని ఎదురుచూస్తున్న క్రమంలో ఈ సంఘటన జరిగింది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఈ కుటుంబానికి మంజూరు చేసి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.





# స్పీడ్ పెంచిన సాయి పల్లవి

తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారిన ముద్దుగుమ్మల్లో సాయి పల్లవి ఒకరు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ .. తెలుగులోకి ఫిదా సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక తెలుగులో వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తోన్న సాయి పల్లవి ఇప్పుడు హిందీలోనూ సినిమాలు చేస్తోంది. రామాయణం సినిమాలో సీతగా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. సాయి పల్లవి చాలా సింపుల్ గా ఉంటుంది. ఎలాంటి లగ్జరీ ఫెసిలిటీలను సాయి పల్లవి కోరుకోదు. అందుకే దర్శక నిర్మాతలు ఎక్కువగా సాయి పల్లవిని హీరోయిన్ గా తీసుకుంటారు. ఎలాంటి డిమాండ్‌లు లేకుండా షూటింగ్‌లో పాల్గొంటుంది ఈ చిన్నది. ప్రస్తుతం సాయి పల్లవి వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ రాణిస్తుంది ఈ అమ్మడు. తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో వరుసగా సినిమాలు చేస్తుంది ఈ చిన్నది. రీసెంట్ గా వరుసగా హిట్స్ అందుకుంది ఈ భామ. తమిళ్ లో అమరన్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అలాగే తెలుగులో నాగ చైతన్యతో కలిసి తండేల్ సినిమా చేసింది ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇక ఇప్పుడు హిందీలోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. ఇటీవలే అక్కడ బడా సినిమా కు సైన్ చేసింది. బాలీవుడ్ లో స్టార్ హీరో రణబీర్ కపూర్ నటిస్తున్న సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా చేస్తుంది. రామాయణ ఇతిహాసం నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రణబీర్ రాముడి పాత్రలో కనిపించనున్నారు. అలాగే సాయి పల్లవి సీతగా కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ మొదలైంది. ఈ సినిమా నుంచి లీకైన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేశాయి. ఈ సినిమా కోసం సాయి పల్లవి భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమాను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది. రామాయణం 2లోనూ సాయి పల్లవి పాత్రప్రధానంగా ఉంటుందని తెలుస్తుంది. దాంతో బాలీవుడ్ లో ఈ చిన్నది రెండు సినిమాలు చేస్తుంది. కాగా రామాయణం తొలి భాగం వచ్చే ఏడాది దీపావళికి రానుండగా.. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుందని తెలుస్తుంది. ఇటీవలే రామాయణం మొదటి పార్ట్ షూటింగ్ పూర్తయ్యిందని తెలుస్తుంది. మే లో రెండో భాగం షూటింగ్ ను మొదలు పెట్టనున్నారు.